సంస్కృతికి ప్రతిరూపం 'అలయ్- బలయ్'

● నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి, జిల్లా జడ్జి సురేష్

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అలయ్-బలయ్ కార్యక్రమం నిలుస్తున్నదని నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి, జిల్లా జడ్జి సురేష్ స్పష్టం చేశారు. దసరాను పురస్కరించుకొని నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అలయ్ బలయ్ కార్యక్రమానికి జడ్జి సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవాదులందరూ ఒకచోట కలిసిమెలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం మంచి పరిణామమన్నారు. ఎమ్మెల్సీ రాంచందర్‌రావు మాట్లాడుతూ పని ఒత్తిడి తగ్గించేందుకు అలయ్ బలయ్‌లాంటి కార్యక్రమం అద్భుతమన్నారు. నాంపల్లి కోర్టు నుంచి సిటీ సివిల్ కోర్టుకు బదిలీపై వెళ్లిన 12వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఈశ్వరయ్య, 4వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముదిగొండ రాజులను శాలువాలతో సత్కరించారు.



మెజిస్ట్రేట్ ఈశ్వరయ్యను సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్

కాచిగూడ,అక్టోబర్ 18: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ ఉమాదేవి అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని చెప్పల్‌బజార్,ఇందిరానగర్ బస్తీలలో డ్రైనేజీలను శుభ్రం చేయడంతో పాటు వ్యర్థాలను తొలగించే పనులను చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, కనీస సదుపాయాలు కల్పించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, జలమండలి డీజీఎం కృష్ణ, ఏఈ భవన, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్‌యాదవ్‌తో పాటు రమాదేవి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ డివిజన్‌లో డ్రైనేజీని శుభ్రం చేస్తున్న దృశ్యం. చిత్రంలో కార్పొరేటర్ ఉమ, జలమండలి డీజీఎం,ఏఈ తదితరులు

కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

డ్రైనేజీతో ఇబ్బందులు లేకుండా చర్యలు

రూ.20 లక్షలతో పనులు ప్రారంభం

అంబర్‌పేట, అక్టోబర్ 18 : బాగ్ అంబర్‌పేట డివిజన్‌లోని పలు బస్తీలలో రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శుక్రవారం ప్రారంభించారు. మొదట రూ.15 లక్షలతో సాయిబాబా మందిర్ నుంచి ఆంధ్రా బ్యాంకు చౌరస్తా వరకు, రూ.5 లక్షలతో పాముల బస్తీలో ఈ రెండు చోట్ల డ్రైనేజీ నూతన పైప్‌లైన్ పనులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలకనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని కోట్లు వెచ్చించి నూతన పైప్‌లైన్ పనులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ మాజిద్, ఎలక్ట్రికల్ ఏఈ సౌమ్య, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, శ్రీరాములు ముదిరాజ్, అఫ్రోజ్‌పటేల్, కనివేట నర్సింగ్‌రావు, మిర్యాల రవీందర్, టి.రమేష్, పి.చంద్రశేఖర్‌గౌడ్, సునీల్, ఉప్పు సుధాకర్, బంగారు శ్రీనివాస్, పల్లె భారతీరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, ఎన్.వెంకట రమణరాజు, బాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులపై కేసు నమోదు

కాచిగూడ, అక్టోబర్ 18: మందుబాబులపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బర్కత్‌పుర పెంట్రోల్ పంప్ సమీపంలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మంది వాహనదారులపై కేసు నమోదు చేశారు. ఇందులో ఏడుగురు ద్విచక్ర వాహనదారులు, 2 ఫోర్ వీలర్స్, 1 త్రి వీలర్ వాహనాలు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తాగుడుకు బానిసై తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు.

'సదర్'ను ఘనంగా నిర్వహించాలి

సమావేశంలో పాల్గొన్న నందకిశోర్‌యాదవ్, పాండు యాదవ్,యాదవ ప్రతినిధులు

కాచిగూడ,అక్టోబర్ 18: యాదవులు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకునే సదర్ వేడుకలు నవంబర్ 1న నిర్వహించాలని గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం చైర్మన్ చిట్టబోయిన నంద కిశోర్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం యాదవ సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 1న సైదాబాద్, ఖైరతాబాద్, అమీర్‌పేట, బోయిన్‌పల్లి, నల్లగుట్ట, కార్వాన్,లాల్‌దర్వాజా, ఆసిఫ్‌నగర్,బొల్లారం, బజార్‌ఘాట్ ప్రాంతాలు.. 2న నారాయణగూడలో సదర్ వేడుకలను కనుల పండుగగా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ మాజీ అధ్యక్షుడు పాండుయాదవ్, యాదవ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి

దుర్గామాత విగ్రహ ఫొటోతో విద్యార్థి లావణ్య, నాగేందర్‌బాబ్జి,గులాబ్ శ్రీనివాస్, తదితరులు

కాచిగూడ/సుల్తాన్‌బజార్,అక్టోబర్ 18: దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాత్రిక్ నాగేందర్‌బాబ్జి అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇసామియాబజార్‌లో ప్రతిష్టాపించిన ఈకో ఫ్రెండ్లీ 65 అడుగుల దుర్గామాత విగ్రహ నమూనను భువనగిరికి చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థి లావణ్య అమ్మవారు రూపాన్ని కొన్ని గంటల్లోనే పెయింటింగ్ వేసింది. గతంలో వరంగల్‌లోని వెయ్యి స్తంభాల గుడి, యాదగిరిగుట్ట,స్వర్ణగిరి దేవాలయాల నమూనను పెయింటింగ్ రూపంలో వేసినట్లు పేర్కొన్నారు. ఈ పెయింటింగ్ 500 సంవత్సరాల వరకు చెక్కు చెదరకుండా ఉంటుందని విద్యార్థి లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గులాబ్ శ్రీనివాస్ గంగపుత్ర, రవి,నాగేశ్ ,బిక్షపతి,బాలరాజు,గణేశ్,అభిషేక్,బబ్లూసింగ్, ఆంటోని, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

అంబర్‌పేట ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ రెడ్ బిల్డింగ్ నుంచి అయ్యప్ప టెంపుల్ వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలాన్లు విధించారు. - అంబర్‌పేట, అక్టోబర్ 18

VIVEK VARDHINI
SCHOOL OF BUSINESS MANAGEMENT
KOTI, JAMBAGH, HYDERABAD - 95,
Contact: 6281 681 874 / 24 61 76 66 / 29560242
MBA 'B' CATEGORY ADMISSION NOTIFICATION
Candidates may attend for Management Quota admissions with all Original Certificates on 19-10-2024
01. Cost of application form Rs. 500/-.
02. Total intake 120 seats which includes 36 Management quota seats.
Dr.Geeta Suresh Kate
Hon. Secretary

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, అక్టోబర్ 18: దవాఖానలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు.ఈ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి (50)ఈ నెల 15వ తేదీన ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌లలో పట్టాలు దాడుతుండగా రైలు ఢీకొనడంతో తీవ్ర గాయలతో పడి ఉన్నాడు.సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆ వ్యక్తిని మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, అక్టోబర్ 18: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి(35) శుక్రవారం జామై ఉస్మానియా-విద్యానగర్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతోఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి వివరాల కోసం 8712568495లో సంప్రదించాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

● డీసీపీ చంద్రమోహన్ ఆదేశాలు

హోటళ్లు,లాడ్జీ నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్

మెహిదీపట్నం, అక్టోబర్ 18 : అసాంఘిక శక్తుల ఆగడాలను అరికట్టడానికి సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ అన్నారు. హోటళ్లు ,లాడ్జీల నిర్వాహకులు గుర్తు తెలియని వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. శుక్రవారం మెహిదీపట్నంలోని ఎంఎఫ్ ఫంక్షన్‌హాల్‌లో హోటళ్లు,లాడ్జీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయ ఘటన నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించడం గమనార్హం. ఈ సందర్భంగా వారికి డీసీపీ చంద్రమోహన్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏసీపీ సయ్యద్ ఫయాజ్,విజయ్ శ్రీనివాస్ ,ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలపై దాడులను అరికట్టాలి

నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన

పిలుపునిచ్చిన వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 18: రాష్ట్రంలో రోజు రోజుకు హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్న సందర్భంగా ఈ నెల 19న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళన చేపడుతున్నట్లు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ మూర్తి, రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిత్యం హిందువుల దేవాలయాలపై దాడులు పెరుగుతున్నా.. వాటిని అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దేవతా మూర్తుల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నాలు నిర్వహించిన అనంతరం ఆయా జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నాలన్నారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి



మెహిదీపట్నం, అక్టోబర్ 18: ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నూతనంగా నియమితులైన డీఈ సుధీర్,ఏడీలు మాధవరావు,భిక్కునాయక్,విజయ్‌కుమార్‌లు శుక్రవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారికి పైవిధంగా సూచించారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మెహిదీపట్నం, అక్టోబర్ 18: నాంపల్లి నియోజకవర్గంలోని మెహిదీపట్నంలో ఉన్న దేవుడి కుంట శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం దేవుడి కుంట శ్మశాన వాటికను స్థానికులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటికలో సుందరీకరణ పనులతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

శ్మశాన వాటికలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్

కళలను ప్రోత్సహించాలి

● మామిడి హరికృష్ణ

రవీంద్రభారతి,అక్టోబర్ 18: విగ్నేశ్వరుడు, కార్తికేయ స్వామి, సూర్యదేవుడు, విష్ణుమూర్తి, శివుడు, శక్తి అమ్మవారు రూపాల నృత్య ప్రదర్శన వీక్షకులను మైమరిపింపజేసింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అభినేత్రి ఆరట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలో ప్రణామం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎగ్జామినేషన్ కంట్రోలర్ కోట్ల హనుమంతరావు, అన్నమాచార్య ప్రభుత్వ మ్యూజిక్, డాన్స్ ప్రిన్సిపాల్ కందుకూరి వరలక్ష్మమ్మ, త్యాగరాజ, ప్రభుత్వ మ్యూజిక్, డాన్స్ ప్రిన్సిపాల్ పాండురంగ ముత్తులక్, సరిత తెలుగు ఫిలిం యాక్టర్, ఇండియన్ మైమ్ అకాడమీ ఫౌండర్ మధుసూదన్ ఆక మైమ్ మధు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ కళలను ప్రోత్సహించేలా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. గురువు మంజుల శ్రీనివాస్‌కు గురు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో అభినేత్రి అకాడమీ ఫౌండర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో పాల్గొన్న యువతులు

మానవత్వం మంటగలిసింది

కల్తీ మద్యం తాగి వైన్స్‌లోనే వ్యక్తి మృతి

- శవాన్ని రోడ్డుపై పడేయడంతో
- వైన్స్ యాజమాన్యంపై స్థానికుల ఆగ్రహం
- మీర్‌పేటలోని విజయదుర్గా వైన్స్‌లో ఘటన

బడంగ్‌పేట, అక్టోబర్ 18: మానవత్వం మంటగలిసింది. కనికరం అనేది లేకుండా పోయింది. జాలి దయలేని వైన్స్ యాజమాన్యం.. వైన్స్‌లో మృతి చెందిన ఓ వ్యక్తిని రోడ్డుపై పడేయడంతో గందరగోళం నెలకొన్నది. ఈ ఘటన మీర్‌పేట పీఎస్ పరిధిలోని వినాయకహిల్స్, టీచర్ కాలనీలో ఉన్న విజయదుర్గా వైన్స్‌లో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో టీచర్ కాలనీలో ఉన్న విజయదుర్గా వైన్స్‌కు మద్యం సేవించేందుకు ఓ వ్యక్తి వచ్చినట్లు సీసీ పుటేజీ ఆధారంగా గుర్తించారు. ఎక్కడైతే మద్యం సేవించాడో.. అతడు అక్కడే మృతి చెందినట్టు తెలుసుకున్నారు. కనికరం లేని వైన్స్ యాజమాన్యం, సిబ్బంది కలిసి మృతదేహాన్ని రోడ్డుపై పడేశారు. చనిపోతే పోలీసులకు సమాచారమివ్వాలి.. మృతదేహాన్ని ఎలా బయటపడేస్తారంటూ స్థానికులు మండిపడుతున్నారు. కల్తీ మద్యం సేవించడం వల్లే అతడు మరణించాడని వారు ఆరోపించారు. మృతదేహాన్ని రోడ్డుపై పడేయడంతో స్థానికులు వైన్స్ యాజమాన్యాన్ని నిలదీశారు. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. 100 నంబర్‌కు కాల్ చేసి సమాచారమిచ్చారు. వెంటనే ఆ సెక్టార్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డిని వినాయక హిల్స్, టీచర్ కాలనీలో ఉన్న విజయదుర్గా వైన్స్ వద్దకు పంపినట్టు మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు. పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉండటంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి జేబులో ఉన్న కాగితాల ఆధారంగా అతడి పేరు కేశవరావు(60)గా గుర్తించి, అతడి కుమారుడు శ్రీకాంత్‌కు ఫోన్‌చేసి సమాచారమిచ్చినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

విజయ దుర్గా వైన్స్ వద్ద మృతి చెందిన వ్యక్తిని రోడ్డుపై పడేయడంతో ఆందోళన చేస్తున్న స్థానికులు

విదేశీ భాషల్లో డిప్లామా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 18: ఓయూ పరిధిలో వివిధ విదేశీ భాషల్లో డిప్లామా కోర్సులకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రెంచ్, జర్మన్ భాషల్లో నాలుగు నెలల జూనియర్, సీనియర్ డిప్లామా కోర్సులను అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కోర్సుల్లో ప్రవేశాలకు చివరి తేదీ డిసెంబర్ 2. కాగా తరగతులు నవంబర్ 30 నుంచే ప్రారంభమవుతాయని అన్నారు. తరగతులు రోజూ ఉదయం 7 నుంచి తొమ్మిది 9 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు జూనియర్ డిప్లామాలో చేరేందుకు అర్హులని పేర్కొన్నారు. సీనియర్ డిప్లామాలో చేరేందుకు కనీసం యాభై శాతం మార్కులతో జూనియర్ డిప్లామా కానీ, యూజీలో సంబంధిత భాషను సెకెండ్ లాంగ్వేజ్‌గా చదివి ఉండాలని చెప్పారు. దరఖాస్తులను ఆన్‌లైన్ విధానంలో పూర్తి చేయాల్సి ఉంటుందని వివరించారు. ఇతర వివరాలకు 83310 41309 నంబర్‌లో కానీ, ఆర్ట్స్ కళాశాలలోని విదేశీ భాషల విభాగం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 18: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ కోర్సులతో పాటు బీసీఏ ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్ష ఫీజును ఈనెల 28వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ, బీసీఏ కోర్సుల మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, రెండు, నాలుగో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును వచ్చే నెల 4వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఈడీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 18: ఓయూ పరిధిలోని బీఈడీ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 5వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

గాంధీ భవన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

గాంధీభవన్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 18: గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గాంధీభవన్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గాంధీభవన్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చంద్రప్రకాశ్‌రావు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరాన్ని లయన్స్ క్లబ్ సాధురామ్ దవాఖాన సహకారంతో నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 150 మంది వరకు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అందులో అవసరమైన 90 మందికి కంటి అద్దాలను అందజేశారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి సాధురామ్ ఆసుపత్రి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ చేయించడం జరుగుతుందని ట్రస్టీ చంద్ర ప్రకాశ్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు ఎం సూర్యనాయక్,పీవీ ప్రభాకర్,బూర్గుల లక్ష్మీకాంత్, ఉదయవర్లు,నారాయణతో పాటు సాధురామ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.